క్లుప్తంగా

16న మండల సమావేశం

పెనగలూరు (ఓబులవారిపల్లె): ఈనెల 16వ తేదీన పెనగలూరు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు సౌందర్య అధ్యక్షతన జరుగనుందని ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

సిద్దవటం: మండలంలోని మాచుపల్లె, టక్కోలి బండికనుమ, సిద్దవటం గ్రామాల్లో శనివారం ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాహనాల్లో అక్రమంగా మద్యం, డబ్బులు, ఇతర వస్తువులు, తరలిస్తుంటారన్నారు. వాటిని అరికట్టేందుకు ఈ వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పెద్ద ఓబన్న, ఏఎస్ఐ బాబయ్య, ఎస్బి కానిస్టేబుల్ ప్రవీణ్‌కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి

రాజంపేట: రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని ఏఐటీఎస్ వైస్‌చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి నేపథ్యంలో టచ్‌స్టోన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'అంబేద్కర్ – విద్య, సమానత్వంపై ఆలోచనలు'అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణ, హెచ్ఎండ్ఎస్ హెచ్‌వోడీ డా.బాల నాగేంద్ర ప్రసాద్, టచ్‌స్టోన్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్రమత్తతే వడదెబ్బకు వైద్యం



వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరిస్తున్న వైద్య సిబ్బంది

సంబేపల్లె : వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో కలుగు వడదెబ్బకు అప్రమత్తతే వైద్యం అని వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది తెలియజేస్తున్నారు. శనివారం మండల పరిధిలోని గురిగింజకుంట గ్రామం మొరం క్రిందపల్లెలో వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు అధిక ఉష్ణోగ్రతను కలిగి ఉన్నాయని తద్వారా ప్రజలు వడదెబ్బ బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వడదెబ్బ బారినపడిన వారికి ఉప్పు, చెక్కెర కలిపిన నీరు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ద్రావణాలను తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ ఆరోగ్య సమన్వయకర్తలు రవిశంకర్, సుదర్శన్ రాజు, ఎంఎల్ హెచ్‌పీ రామతులసీ, ఏఎన్ఎం రెడ్డమ్మ, 104 డీఈఓ రాజు పాల్గొన్నారు.

15, 16న మంచినీటి సరఫరా నిలిపివేత

రాజంపేట: ఈనెల 15న, 16న రెండురోజులపాటు పట్టణంలో మంచినీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ రాంబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మున్సిపల్ పార్కులో నీటిసరఫరా చేసే పైప్ లీకేజీ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. లీకేజీ కారణంగా నీరు వృధాగా పోకూడదని, మరమ్మతులు చేయడానికి రెండు రోజులు సమయం పడుతుందని, అందువలన పట్టణ వాసులు మున్సిపాలిటీకి సహకరించి మంచినీరు నిల్వ చేసుకోవాలని కోరారు. ప్రధానంగా ఉస్మాన్ నగర్, కొలిమివీధి, ఎగువగడ్డ, మన్నూరు, అరుంధతివాడ, గంగిరెడ్డిపాలెం, ఆర్ఎస్ రోడ్డు, రాజీవ్ నగర్ ప్రాంతాలు ఉన్నాయన్నారు. అలాగే నూనెవారిపల్లె రోడ్డు, బాలాజీనగర్, కనకమ్మ సందు, భవానీ నగర్, బండ్రాలవీధి, హైదర్ నగర్, ఈడిగపాలెం, విద్యుత్ నగర్ లలో నీటి సరఫరా ఉండదన్నారు. ఆర్అండ్‌బీ బంగ్లా, లక్ష్మీనగర్, నలందా కాలేజ్, సాయి నగర్, బలిజపల్లి హరిజనవాడ, సరస్వతీపురం, మహబూబ్ నగర్ వాసులు నీటిని నిల్వ చేసుకోవాలన్నారు. సుద్దగుంతలు, రామ్ నగర్, ఆకులవీధి, గడ్డివీధి, ముకుందర్ గడ్డ, నూనెవారిపల్లి, అమ్మవారిశాల వీధి, ఎర్రబల్లి, బలిజపల్లికి కూడా నీటి సరఫరా ఉండదన్నారు. మున్సిపాలిటీ తీసుకున్న నిర్ణయానికి పట్టణ వాసులు సహకరించాలని కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



సుండుపల్లె మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి



నూలివీడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

సుండుపల్లె (రాజంపేట): నావల్ల మేలు జరిగివుంటే ఓటెయ్యండి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న ఎన్నికల పిలుపునకు జనం నుంచి విశేషస్పందన వస్తోందని వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం సుండుపల్లె మండలంలో ప్రచారజోరును ఆకేపాటి పెంచారు. పెద్దినేని కాలువ పంచాయతీలోని బెస్తపల్లె, ఈడిగపల్లె, మాన్యంవారిపల్లె, బేరిపల్లెతోపాటు పల్లెలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న వల్ల మీకు మేలు జరిగివుంటే నాకు ఓటు వేయగలరని అభ్యర్థించామన్నారు. దేశంలో ఇప్పటి వరకు ఏ సీఎం కూడా తన వల్ల మేలు జరిగివుంటే ఓటు వేయమని కోరిన దాఖలాలు లేవన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్ల వ్యవస్థను సీఎం జగన్ తీసుకువచ్చారన్నారు. కరోనా లాంటి కష్టతర సమయంలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజారోగ్యం కాపాడిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. మొన్నటి వరకు వలంటీర్లపై అక్కసు వెల్లగక్కిన చంద్రబాబు, ఇప్పుడు వారి పట్ల మొసలి కన్నీరు కారుస్తూ, వారికి వేతనం పెంచుతామని చెప్పడం సిగ్గుచేటన్నారు. బాబు మాటలు ప్రజలు నమ్మరు, వలంటీర్లు వినే పరిస్థితులలో లేరన్నారు. సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఒక ఓటు తనకు మరొక ఓటు ఎంపీ పీవీ మిథున్‌రెడ్డికి వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

– కార్యక్రమంలో మండల కన్వీనరు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రెహమాన్‌ఖాన్, సింగల్ విండో మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు యర్రపురెడ్డి అజంతా రాణి, సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, నాయకులు భానుప్రకాశ్ రెడ్డి, జడ్పీటీసీ ఇస్మాయిల్, బేరిపల్లె రఫీక్, మైనార్టీ నాయకులు రహీంబాష, కలీంబాష, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, మండల నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికే ప్రజల మద్దతు

గాలివీడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఉందని, గొప్ప పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నట్లు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని నూలివీడు, సీసీ పల్లె, గుండ్లచెరువు, గరుగుపల్లె గ్రామాల్లో మండల, గ్రామ నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

– ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత, ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని వివరించారు. నాడు – నేడుతో పాఠశాలల, ఆరోగ్య కేంద్రాల రూపురేఖలను మార్చారన్నారు. నవరత్నాల ద్వారా గ్రామాలలో పేదల గడపకే అన్ని సేవలు అందించిన ఘతన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించడం జరిగిందన్నారు. వలంటీర్ వ్యవస్థను తప్పు బట్టిన చంద్రబాబు రాజకీయ ప్రయోజనాల కోసం అదే వాలంటీర్లపై ప్రేమ ఒలకపోస్తున్నారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే వలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వలంటీర్లు ఇంటి వద్దకు వెళ్లి అవ్వ, తాతలకు పెన్షన్‌ను అందించకూడదని తన అనుచరులతో ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడేనన్నారు. ఆయన మాయ మాటలను ప్రజలు ఎవ్వరూ నమ్మరని తెలియజేశారు.

– ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు పద్మావతమ్మ, ఉపాధ్యక్షుడు యదుభూషన్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగభూషన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఖాదర్‌మోద్దిన్(ఎస్కే) , సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, క్రిష్ణారెడ్డి, ఉమా ప్రభాకర్, రామాంజులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చంద్రప్రకాష్‌రెడ్డి, అమానుల్లా, మాజీ సర్పంచ్‌లు చిన్నపరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మా అమర్‌నాథరెడ్డి, భానుమూర్తిరెడ్డి, సచివాలయం కన్వీనర్లు శివగంగాధర్, బీసీ నాయకులు నాగశేఖర్ నాయుడు, సతీష్, నాగేష్, సిద్దయ్య, మైనార్టీ నాయకులు ఎస్.ఆర్.బాష, ఏ.ఆర్. రహిమాన్, మహమ్మద్ రఫీ, రెడ్డిబాష, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



గోవిందంపల్లె పంచాయతీలో ప్రచారం చేస్తున్న ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె: మండలంలోని గోవిందంపల్లె పంచాయతీలో శనివారం ఉదయం ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సందర్భంగా నాయకులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. శంకరాపురం ,హరిజనవాడ, కురుగుంటపల్లె గ్రామాలలో ప్రతి గడపకు వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా సాయికిషోర్‌రెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులును, రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు.

– అంతకుముందు గ్రామస్తులు, జగదాభి సురేంద్రరాజు గజమాలతో వత్తలూరు సాయికిషోర్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు అక్కిరెడ్డి మధురెడ్డి, వైస్ ఎంపీపీ గూడూరు గౌరిశంకర్‌రాజు, సర్పంచ్‌లు ఎస్ ధనమ్మ, జరుగు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, నరేంద్రరాజు, ఆళ్ల ఈశ్వరయ్య, వైస్ సర్పంచ్ జగదాభి కేశవ, ఎంపీటీసీ సభ్యులు పైడి గిరినాయుడు, రమేష్‌రాజు, దుర్గ ప్రసాద్, కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, సచివాలయ కన్వీనర్ అమరేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కాకర్ల సుధాకర్ నాయుడు, రెడ్డయ్య, మారే సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి

– ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె: మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ప్రజలను కోరారు. శనివారం రాత్రి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డిలు నాయకులతో కలిసి కొర్లకుంట పంచాయతీ చలంపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే తమకు ఓటు వేయాలని దేశంలో ఏ ముఖ్యమంత్రి అడగలేదని, మొట్టమొదటి సారిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను కోరడం జరిగిందని అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకొని నవరత్నాలను ప్రవేశపెట్టారని, ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు తోకపార్టీలతో కలిసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా మభ్యపెడుతున్నారన్నారు. గతంలో చంద్రబాబు చేసిన మోసాలు ఇంకా ప్రజలు మరచిపోలేదని, బాబును ప్రజలు నమ్మే పరిస్థితులు లేవని, వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతారన్నారు. ఎమ్మెల్యేగా తనను, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు గ్రామస్తులు ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులకు ఘనంగా స్వాగతం పలికి ప్రచారానికి సంఘీభావం తెలుపుతూ బ్రహ్మరథం పట్టారు. యువత ఉత్సాహంగా ప్రచారంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

– కార్యక్రమంలో ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, ఎంపీటీసీ వత్తలూరు రోహిణీ కుమార్ రెడ్డి, సర్పంచ్ సావిత్రమ్మ, ఉప సర్పంచ్ ముక్కా రూపేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు అక్కిరెడ్డి మధురెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులు తుంగా గంగాధర్ రెడ్డి, పసుపులేటి సుబ్బరాయుడు, దక్షిరాజు భాను, వెంకటేష్, రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

వైఎస్సార్‌సీపీతో రాష్ట్రం అభివృద్ధి



చిట్లూరులో ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

రామాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని మాజీ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ హరినాధరెడ్డి, సీనియర్ నాయకులు ఆదిరెడ్డి, శంకర్ రెడ్డి, బసిరెడ్డి, వెంకటరామిరెడ్డి, అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శివ శంకర్, యువ నాయకులు పాల్‌రెడ్డి, రవి, ప్రసాద్(బాబు), పాలకొండరెడ్డి, ఓబులేసులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని చిట్లూరు కస్బాలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు, నవరత్నాలు గ్రామ, వార్డు సచివాలయం వ్యవస్థతో ప్రజలకు ఇంటివద్దకే సేవలకు అందించడం జరిగిందన్నారు. ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

సిద్దవటం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి తనయుడు ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. సిద్దవటం మండలం లోని మాచుపల్లి, సంటిగారిపల్లె, మూలపల్లె గ్రామాలలో వారు శనివారం ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. అంతే గాకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పథకాలు అందాలన్నా వైఎస్ఆర్‌సీపీకి ఓట్లు వేసి జగన్‌ని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అంతే గాకుండా రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిల ఫ్యాన్‌గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు.

– ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఏకుల రాజేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లి సుబ్బరామిరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు కె.వి. సుబ్బయ్య, శోభన్‌రెడ్డి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, గోపాలస్వామి, జ్యోతి లక్ష్మిరెడ్డి, శివకుమార్‌రెడ్డి, కె. లక్ష్మిరెడ్డి, పాలకొండారెడ్డి, యల్లయ్య యాదవ్, రాజగోపాల్‌రెడ్డి, నాయూబ్ రసూల్, రావుల సుబ్బారెడ్డి, క్రిష్ణచైతన్య, కె.వి. సుబ్బారెడ్డి, శివారెడ్డి, విజయమ్మ, ప్రసాద్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి, ఎల్లారెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, ఎం.వి. సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఉమా, ఉదయ్, ఆదిరెడ్డి, హిదయతుల్లా, వి. పుల్లయ్య, వంతాటిపల్లి రాజశేఖర్‌రెడ్డి, మరికొందరు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాచుపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి, మేడా మధుసూదన్ రెడ్డి

సంక్షేమ సారథికి అండగా నిలుద్దాం



ఏపిలవంకపల్లెలో ప్రచారం చేస్తున్న సిద్దారెడ్డి

రాయచోటి : రాష్ట్ర సంక్షేమ సారథి.. అభివృద్ధి ప్రదాత అయిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతిచ్చి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీని గెలిపించుకుందామని వైఎస్ఆర్‌సీపీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బసిరెడ్డి సిద్దారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రాయచోటి రూరల్ మండలం గొర్లముదివీడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో పాటు వేల కోట్ల రూపాయలతో సాగునీరు, తాగునీరు పథకాలను నిర్మింప చేస్తూ ప్రతి పల్లెలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడుతూ పట్టణాభివృద్ధిలో భాగస్వాములుగా నిలిచిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ప్రచారానికి వచ్చిన సిద్ధారెడ్డికి స్థానిక గొర్లముదివీడు గ్రామ నాయకులు భారీ గజమాలలు, కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఈ ప్రచారం గ్రామ పరిధిలోని అరవవాండ్లపల్లె, ఏపిలవంకపల్లె, కొత్తపల్లి, చెరువుముందరపల్లి, వల్లూరువాండ్లపల్లెలలో రాత్రి 10 గంటల వరకు చేశారు. ఈ ప్రచారంలో సిద్దారెడ్డి సమక్షంలో పలువురు టీడీపీ నుంచి వైఎస్ఆర్‌సీపీలో చేరి మద్దతుగా నిలిచారు. ఈ ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

వైఎస్ఆర్‌సీపీని గెలిపిద్దాం

సంబేపల్లె : ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని జిల్లా బీసీ నాయకులు విజయభాస్కర్ కోరారు. మండల పరిధిలోని నారాయణరెడ్డిగారిపల్లి గ్రామం మద్దిరవాండ్లపల్లిలో శనివారం ఆయన పర్యటించారు. మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రస్తుతం మా భూముల విలువ పెరిగాయంటే దానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అని ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాంత్ రెడ్డి రాయచోటిని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల హాస్పిటల్‌గా చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేసిన శ్రీకాంత్ రెడ్డికి రుణపడి ఉంటామని గురిగింజకుంట గ్రామంలోని హరిజనవాడ ప్రజలు అన్నారు.

మేడాతో గంటా భేటీ

రాజంపేట: రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డితో వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నాయకులు గంటా నరహరి శనివారం భేటీ అయ్యారు. మేడా భవన్‌లో రఘునాథరెడ్డినిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారిరువురూ వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

మద్యం స్వాధీనం

ములకలచెరువు: కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ రామమోహన్ శనివారం తెలిపారు. పీటీయం మండలం మారగానిపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డారని సీఐ తెలిపారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

పుల్లంపేట: మండల పరిధిలోని గోళ్లవారిపల్లిలో శనివారం శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శ్రీ సీతారాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దార్ల గీతాదేవి, రామనాథం, ఎం. శంకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, చెంగల్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



శ్రీ సీతారాములను దర్శించుకుంటున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

నాగారపమ్మ తల్లికి పూజలు



పూజలు చేస్తున్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట: సుండుపల్లె మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఈడిగపల్లె గ్రామంలోని నాగారపమ్మ తల్లిని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆకేపాటి వెంట మాజీ ఎంపీపీ అజంతమ్మ, మండల కన్వీనరు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు రెహమాన్‌ఖాన్, సింగల్‌విండో మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు యర్రపురెడ్డి అజంతారాణి, సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు

లక్కిరెడ్డిపల్లి: రాయచోటి-వేంపల్లి రహదారి మార్గంలోని మర్రిచెట్టు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం అర్చకులు వెంకటనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. రామాపురం రోడ్డు మార్గంలోని గద్దగుండ్ల రాచపల్లి సమీపంలోని నామాలగుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి భక్తులు పూజలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామివారిని పట్టువస్త్రాలతో అలంకరించి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు. రెడ్డివారిపల్లి రోడ్డు మార్గంలోని విశ్వభారతి హైస్కూల్ సమీపంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలి

– ఎస్ఈబీ అసిస్టెంట్ కమిషనర్ సుధాకరరెడ్డి

మదనపల్లె : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎస్ఈబీ, డీటీఎఫ్ సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని ఎస్ఈబీ మంగళగిరి అసిస్టెంట్ కమిషనర్ సుధాకరరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎస్ఈబీ కార్యాలయంలో మదనపల్లె, వాయల్పాడు, పీలేరు ఎస్ఈబీ, డీటీఎఫ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) కింద నమోదైన కేసులకు సంబంధించి సమీక్షించారు. కర్నాటక, ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాష్ట్రంలోకి దిగుమతి కాకుండా సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలన్నారు. రాష్ట్రంలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ రాజకీయపార్టీలు తరలించే వస్తు సామగ్రి, మద్యం, డబ్బు తదితరాలపై నిఘా ఉంచి, గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు తెలపాల్సిందిగా కోరారు. సమావేశంలో ఎస్ఈబీ సీఐ రమేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్ఈబీ అధికారుల సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ సుధాకరరెడ్డి

మదనపల్లెకు చేరిన ఈవీఎంలు

– జెడ్పీహైస్కూల్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచిన అధికారులు

– కేంద్ర బలగాలతో భారీ భద్రత

మదనపల్లె : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు వినియోగించే ఈవీఎం, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు శనివారం మదనపల్లెకు చేరుకున్నాయి. నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీఓ హరిప్రసాద్, ఏఈఆర్వోలు తహసీల్దార్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల తదితరులు... వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీసుల సమక్షంలో.. ఈవీఎంలను జెడ్పీహైస్కూల్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. అందరి సమక్షంలో గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్వో హరిప్రసాద్ మాట్లాడుతూ... 164–మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 315 బ్యాలెట్ యూనిట్స్, 315 కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్లు 345...ర్యాండమైజేషన్ పూర్తిచేసుకుని మదనపల్లెకు చేరుకున్నాయన్నారు. 24– రాజంపేట పార్లమెంటరీ ఎన్నికలకు సంబంధించి 341 బ్యాలెట్ యూనిట్స్, 341 కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్లు 345 చేరాయన్నారు. ఎన్నికల ప్రక్రియలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తుదిపోరులో ఉండనున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు జరుగుతుందన్నారు. అనంతరం పోలింగ్ యంత్రాలను రెండోవిడత ర్యాండమైజేషన్ చేపట్టి, దీని ఆధారంగా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎంలపై అభ్యర్థి గుర్తు, ఫోటోలను అతికించి పోలింగ్‌కు ముందురోజు పోలింగ్ అధికారుల ద్వారా పోలింగ్ కేంద్రానికి తరలిస్తామన్నారు. జెడ్పీహైస్కూల్‌లోని స్ట్రాంగ్‌రూమ్ వద్ద 24 గంటలు కేంద్రబలగాలతో భారీ భద్రత ఉంటుందన్నారు. స్ట్రాంగ్‌రూమ్ వద్ద ఈవీఎంల భద్రతకు సంబంధించి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జింకావెంకటాచలపతి, టీడీపీ ఇంతియాజ్, కాంగ్రెస్ రెడ్డిశేఖర్, బీజేపీ భగవాన్, సీఐలు యువరాజ్, ఎస్.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.